


## తెలంగాణ అస్తిత్వం కాళోజీ

జిల్లా అదనపు కలెక్టర్ విజయ్ అరుణశ్రీ

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 10, సెప్టెంబర్ 2024 పేజీలు : 4




# మున్నేరు బాధితులందరికీ డబుల్ ఇళ్లు

- ప్రతిపక్షాలు వరదలపై బురద రాజకీయాలను మానుకోవాలి..
- హైడ్రా పెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి..
- మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- నాయుడుపేట, జలగంనగర్ వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ...

మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని, వరదల పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, జలగం నగర్ లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

● ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం రూరల్

సంక్రమిత వ్యాధుల నివారణకు

## చర్యలు తీసుకోవాలి

- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి: దామోదర రాజనర్సింహ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** ముంపు ప్రాంతాల్లో సంక్రమిత వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం వరద ప్రభావిత జిల్లాలైనా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు, సూర్యాపేట జిల్లాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు వాటి స్థితిగతులు, ఇతర వైద్య సదుపాయాల కల్పన పై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్, మిగతా2 లో..

'నా ఖమ్మం కోసం నేను' ద్వారా

## సర్టిఫికెట్ల జారీకి చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం ముంపు ప్రాంతాల్లో వరదల వల్ల పోగొట్టుకున్న వారి సర్టిఫికెట్ల జారీపై కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం ముంపు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వారికి నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చేపట్టాల్సిన మిగతా2 లో..

## రైతు రుణమాఫీ కోసం..

- రేషన్ కార్డు లేని వారు కుటుంబ సభ్యులతో
- ఫోటో నిర్ధారణ చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కోసం అర్హులైన వారు రేషన్ కార్డు లేని పక్షంలో వారి కుటుంబ సభ్యుల వివరాలకు ఫోటో ద్వారా నిర్ధారణ మిగతా2 లో..



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు బాధితులందరికీ 'డబుల్' ఇళ్లు





(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్ లు బండి జగదీశ్, మద్ది వీరా రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, మెండె వెంకటేశ్ యాదవ్, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, బానోతు హరి, వెంకట నారాయణ, రానేరు మురళీ, కరాటే వేణు, బానోతు సాయి, గుగులోతు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## వరద తగ్గేవరకు ప్రభుత్వం కల్పించిన వసతి గృహంలోనే ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 9 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ నాలుగో వార్డ్ లో వరద ముంపు గురైన రాజీవ్ నగర్ కాలనీ ని జిల్లా కలెక్టర్ ముజామ్ముల్ ఖాన్ పరిశీలించారు. అనంతరం రిజర్వాయర్ ను ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీ రిజర్వాయర్లో తెప్పపై ప్రయాణించి, కాలనీని కలెక్టర్ పరిశీలించారు. వరద ముంపుకు గురైన కాలనీ ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ తెలిపారు. వరద తగ్గేవరకు ప్రభుత్వం కల్పించిన వసతి గృహంలోనే ఉండాలని కోరారు. అనంతరం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిదిలావస్థకు చేరుకున్న భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. శిథిలావస్థల చేరుకున్న భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని జిల్లా కలెక్టర్కు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ వెంట మండల రెవెన్యూ అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

# సంక్రమిత వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా. రవీందర్ కుమార్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా . అజయ్ కుమార్ గార్లతో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు డిఎం.హెచ్.ఓ లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దిశ నిర్దేశం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు. దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజలకు అందించాల్సిన వైద్య సేవలలో ఎటువంటి అంతరాయానికి చోటు లేకుండా జిల్లా కలెక్టర్లు , జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వరదల అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఫాగింగ్ , దోమల నివారణ చర్యలు కొరకు సంక్రమిత వ్యాధుల నివారణ కోసం చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చేపట్టిన చర్యల పై రోజు వారి నివేదిక ను ఆయా శాఖల ఉన్నతాధికారులకు నివేదించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం , 15 రోజుల లోపల ప్రసవం ఉన్న గర్భిణి మహిళల సంక్షేమానికై తీసుకున్న ముందస్తు చర్యలపై చర్చించారు. ఆసుపత్రుల్లో మందులు వాటి నిల్వల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాల అందుబాటులో ఉంచాలని, పిల్లలకు సమయంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని, మున్సిపాలిటీల్లో మరియు గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా హై రిస్కు గుర్తించిన ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ మరియు మునిసిపల్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## తెలంగాణ అస్తిత్వం కాళోజీ

**పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఒక నిదర్శనమని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అధినేత కలెక్టర్ జే అరుణ శ్రీ పేర్కొన్నారు. ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని అన్నారు. సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జే అరుణ శ్రీ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ... సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు.

# 'నా ఖమ్మం కోసం నేను' ద్వారా సర్టిఫికెట్ల జారీకి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు, పత్రాలు పోగొట్టుకున్న ముంపు ప్రాంతాల వారికి సర్టిఫికెట్ల, పత్రాల జారీకి పకడ్బందీ కార్యాచరణ చేపట్టనున్నట్లు అన్నారు. ఇట్టి ప్రక్రియ నిమిత్తం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ముంపు ప్రభావిత 14 డివిజన్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, సర్టిఫికెట్లు, విలువైన పత్రాలు కోల్పోయిన వారికి మంగళవారం మధ్యాహ్నం నుండి దరఖాస్తుల స్వీకరణ చేయనున్నట్లు ఆయన అన్నారు. ఇట్టి శిబిరాలు, డివిజన్ నెం. 46, 47, 48 లకు సంబంధించి నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో, 11వ డివిజన్ కు సంబంధించి ఐటి హబ్ లో, 16వ డివిజన్ కు సంబంధించి దంసలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, 17వ డివిజన్ కు సంబంధించి గీతాంజలి పాఠశాలలో, 49వ డివిజన్ కి సంబంధించి డిఆర్డీవో కార్యాలయంలో, 28, 29, 30 డివిజన్లకు సంబంధించి రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 59, 60 డివిజన్లకు సంబంధించి రామన్నపేట రైతు వేదికలో, 34, 35 డివిజన్లకు సంబంధించి ప్రభుత్వ మహిళా కళాశాల, గాంధీ చౌక్ లలో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి శిబిరాల్లో ముంపు ప్రాంతాల్లో సర్టిఫికెట్లు, విలువైన పత్రాలు కోల్పోయిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఇంటి యజమాని నుండి దరఖాస్తుల స్వీకరణ భాగంగా, తమకు, తన పిల్లలకు సంబంధించిన సర్టిఫికెట్ల వివరాలు దరఖాస్తులో పొందుపర్చాలని ఆయన తెలిపారు.



దరఖాస్తులో పొందుపరిచిన సర్టిఫికెట్ల వివరాల ఆధారంగా సంబంధిత శాఖల అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వారం రోజులపాటు దరఖాస్తుల స్వీకరణ చేసి, రెండో వారంలో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టబడునని, ఒక దరఖాస్తుదారునికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను పొందిన మీదట, లామినేషన్ చేపట్టి, ఒక ఫోల్డర్ లో దరఖాస్తుదారునికి అందజేయనున్నట్లు ఆయన అన్నారు. సర్టిఫికెట్ల జారీకి మీ సేవ, ధరణి, ఇతరత్రా రుసుము, లామినేషన్ ఖర్చు అంతయు ప్రభుత్వమే చెల్లిస్తుందని, దరఖాస్తుదారునికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు, ఉపాధి తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తూ, టోల్ ఫ్రీ నెం. 1077 కి సంప్రదించాలని, 9063211298 నెంబర్ కి వాట్సాప్ ద్వారా అత్యవసరానికి సంబంధించి రుజువులు సమర్పించాలన్నారు. ఇట్టి వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు వారంలో అందజేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. అత్యవసరమైన వారు, అత్యవసరానికి ఆధారాలు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు. పై సర్టిఫికెట్ల జారీ కేవలం ఇటీవలి భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు కోల్పోయిన ముంపు ప్రాంతాల వారికి మాత్రమే నని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కోసం..

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షలు లోపు రుణమాఫీ అంశంపై ఆయన అక్షరం ప్రతినిధితో సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లక్షల లోపు పెద్దపల్లి జిల్లాలో 29 వేల 729 మంది రైతులకు 1049 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని అలాగే ?1,50,000 లోపు 13401 మంది రైతులకు 1204 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని రెండు లక్షలు లోపు 8268 మంది రైతులకు 101 కోట్ల రుణమాఫీ జరిగిందని ఇప్పటివరకు జిల్లాలో 51393 మంది రైతులకు 375.58 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగినట్టు ఆయన వివరించారు. రెండు లక్షల రూపాయలకు పైన రుణమాఫీ జరిగిన రైతులు రేషన్ కార్డు లేని వారు తమ ఆధార్ కార్డులతో కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం జిల్లాలోని సంబంధిత మండల వ్యవసాయ శాఖ అధికారుల యాప్లో అప్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు లేని వారు నాలుగు లక్షల పైచిలుకు ఉన్నారని ఇప్పటివరకు మూడు లక్షల వరకు రైతులు అప్లోడ్ చేసుకున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 12,619 మంది రైతులు రేషన్ కార్డు లేని వారు ఉన్నారని ఇప్పటివరకు 8500 మంది రైతులు రుణమాఫీ కోసం తమ కుటుంబ సభ్యుల వివరాలు ఆధార్ కార్డులతో అప్లోడ్ చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క రైతులకు రుణమాఫీ చేస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి పేర్కొన్నారు.

## ముస్తాబాద్ బాలికల జెడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -09(అక్షరం న్యూస్ ):** ప్రజాకవి అక్షర యోధుడు కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండలం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు , కాళోజి నారాయణ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి రచనలు, బాల్యం, విద్యాభ్యాసం తెలంగాణ ఉద్యమాలలో కాళోజి పాత్ర, తెలంగాణ యాస యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీ నిర్వహించి బహుమతులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, రాజ్ మహమ్మద్, లక్ష్మణ్, ఎల్లారెడ్డి, శంకరయ్య, వీరస్వామి, జ్యోతిరాణి,జోత్స్న, తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## కోలానూరు జెడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 09 -(అక్షరం న్యూస్ ):** ప్రజాకవి అక్షర యోధుడు కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఓదెల మండలం లోని కొలానూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు , కాళోజి నారాయణ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఏసుదాస్ మాట్లాడుతూ కాళోజి రచనలు, బాల్యం, విద్యాభ్యాసం తెలంగాణ ఉద్యమాలలో కాళోజి పాత్ర, తెలంగాణ యాస యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలని సూచించారు సందర్భంగా ఉపాధ్యాయురాలు జ్యోతి మేడం శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏసుదాస్. జ్యోతి మేడం శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 10(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అదేవిధంగా నూతనంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ భవనాలను / సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ లకు మౌలిక వసతులు సిసి రోడ్డు త్రాగునీరు డ్రైనేజీ పవర్ సప్లై సెప్టిక్ ట్యాంక్స్ నిర్మాణాల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపమని అవి మంజూరైన వెంటనే దాదాపు డిఎంఎఫ్సి నిధులతో పనులు పూర్తి చేస్తామని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అదేవిధంగా కొలనూరు గ్రామంలో రోడ్ వైండింగ్. పనులను పర్యవేక్షించారు మీ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూములు కట్టి దాన్ని ఇన్ఫో సెక్షర్ గత సంవత్సరాల కొద్ది మిగిలిపోయినటువంటి ఇండ్లను త్వరలోనే మంజూరు తీసుకువచ్చి మూడు నాలుగు మాసాలలో పూర్తిచేసే పేద ప్రజలకు సౌకర్యార్థం కల్పించడం కోసం ఓదెల డబ్బులు బెడ్ రూమ్ లను చూడడం జరిగిందని అదేవిధంగా వివిధ మండలాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ రూములను కూడా చూడడం జరిగిందని అదేవిధంగా పెద్దపల్లిలో డిఎంఎఫ్టి నిధులతో పనులను ప్రారంభం చేశామని వదల డబల్ బెడ్ రూమ్ లకు త్వరలోనే మంజూరు తీసుకువచ్చి పనులు ప్రారంభిస్తామని అన్నారు అదేవిధంగా డబుల్ బెడ్రులకు మౌలిక సదుపాయాలు కరెంటు మంచినీరు డ్రైనేజీ సెప్టిక్ ట్యాంకర్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు అదేవిధంగా మోడల్ స్కూల్కు విద్యార్థులు వెళ్లలేక అనేక అవస్థలు పడుతున్నారని పలువురు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని దానికోసం 650 ఫీట్ల సిసి రోడ్డు డి 86 కెనాల్ నుండి జూనియర్ కాలేజ్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు అదేవిధంగా రైతు రుణమాఫీ కానీ రైతులు చాలామంది ఉన్నారని. మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతు రుణమాఫీ యాప్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దానికి రేషన్ కార్డు లేని కుటుంబాలు అదేవిధంగా ఆధార్ కార్డులో ఏమైనా సమస్యలు లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఈ యాప్ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలని రైతులు ఎలాంటి కంగారు పడవలసిన అవసరం లేదు అని అన్నారు కరులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అదేవిధంగా అదేవిధంగా రెండు లక్షలకు పైన ఉన్న రైతులకు ప్రభుత్వం గైడ్లైన్స్ ప్రకారం మంత్రి వర్గంలో చర్చించిన తర్వాత దాని విధివిధానాలు రూపొందించి గైలాండ్స్ ప్రకారం దాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు పెగడపల్లి నుండి ఓదెల రైల్వే గేట్ వరకు 16 కోట్ల తో డబల్ రోడ్డు నిర్మాణం చేస్తామని అదేవిధంగా ఓదెల గ్రామంలో 40 ఫీట్ల రోడ్డు విస్తరణకు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ప్రత్యేక అధికారి ఎంపీఓ షబీర్ ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చీకట్ల మొండయ్య చింతం కుమారస్వామి మాజీ ఎంపిటిసిలు బోడకుంట శంకర్ బోడ కుంటి లక్ష్మి చిన్నస్వామి బైరి రవి గౌడ్ గట్టు యాదవ్ తీర్థాల రామన్న గడిగొప్పుల సంతోష్ మధు ప్రదీప్ రావు కొత్తిరెడ్డి తిరుపతి రెడ్డి నాగపురి రవి తోపాటు పలువురు అధికారులు వాటి కార్యకర్తలు పాల్గొన్నారు.





# కల్వరి టెంపుల్ ఖమ్మం రూరల్ నాయుడుపేట ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ..







**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 9( అక్షరంన్యూస్):** ఖమ్మం పట్టణ పరిసర ప్రాంతాలలో వరద బాధితులను ఆదుకోవడానికి కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు దైవ జనులు డా. పి. సతీష్ కుమార్ సార్ ముందుకొ చ్చారు . వరద బాధితుల్లో ఎవరైతే నిరాశ్రయులై కనీసం తినడానికి కూడా ఆహారం లేక ఇబ్బంది పడుతున్నారో వారికి ఒక్కో కుటుంబానికి పది రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు అనగా బియ్యం , ఉప్మా రవ్వ , గోధుమ పిండి , మంచి నూనె , కంది పప్పు , ఉప్పు , పసుపు , కారం , చింతపండు , తాలింపు గింజలు ఒక కిట్ గా తయారు చేసి ఉచితంగా అందజేస్తున్నారు . ఈ కార్యక్రమంలో కల్వరి టెంపుల్ స్థానిక సేవకులు శ్రీనివాస్ , కాశీ , సుధాకర్ మాట్లాడుతూ వరద బాధితుల్లో కల్వరి టెంపుల్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేసిన వారికి నేరుగా వారి గృహానికి వెళ్లి ఈ సరుకులు అందజేస్తున్నాము అని తెలియజేశారు . ఆపద ఏదైనా కష్టంలో ఉన్నవారికి కుల , మత , ప్రాంతీయ తారతమ్య బేధం లేకుండా ప్రజలందరినీ ఆదుకోవడంలో దైవజనులు డా. పి. సతీష్ కుమార్ సార్ ఎల్లప్పుడు ముందుంటున్నారని వారు తెలియజేశారు . గతంలో కూడా కరోనా లాక్ డౌన్ సమయంలో వేల కుటుంబాలకు నెల రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు ఉచితంగా అందించి వారిని ఆదుకున్నారు .

# కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం

**- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 9 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ యాసకు కాళోజీ నారాయణరావు చేసిన సేవలు కొనియాడారు. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ 'సామాన్యుడే నా దేవుడు' అని ప్రకటించిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా 1958 నుంచి 1960 వరకు పనిచేశారని, రెండేండ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా కొనసాగారని అన్నారు. కాళోజీ 'ఆంధ్ర సారస్వత పరిషత్' వ్యవస్థాపక సభ్యుడుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడుగాను పనిచేశారని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగానూ, 1957%-%61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యుడిగానూ ఉన్నారని చెప్పారు.1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీ చేసి ఓడిపోయారని గుర్తుకు చేశారు. ప్రజాపక్షంగా నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పరిపాలన అధికారి గన్యా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, డి సి ఓ సయ్యద్ హుర్షీద్, ఉప కోశాధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.





# తెలంగాణ వైతాళికుడు కాళోజి

**- ఘనంగా 110వ జయంతి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 9 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** చావు పుట్టుకలు కాకుండా బ్రతుకునంతా తెలంగాణకు ధారపోసిన వైతాళికుడు కాళోజీ అని గ్రంథపాలకురాలు జి మణిమృధుల అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాళోజీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకవడం ఆనందంగా ఉందన్నారు. కాళోజీ తెలంగాణ ఉద్యమాల ప్రతిధ్వని, రాజీకయ, సాంఘీక చైతన్యాల సమాహారం అని అన్నారు. నిజాం ధమననీతిని, నిరంకుశత్వాన్ని, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలాన్ని ఎత్తారని చెప్పారు. ఆయన రచనలు ప్రజలను చైతన్య పరిచాయని, అన్యాయాలు, అక్రమాలకు ఎదురుతిరిగే బాటను నేర్పించాయని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమ కారునిగా జాతికి ఎనలేని సేవలు చేశారని చెప్పారు. కాళోజీ రచనలకు 1992లో దేశ రెండవ అత్యున్నత పౌరపురస్కారం పద్మవిభూషణ్ దక్కిందని చెప్పారు. ఆయన పేరిట వరంగల్లో ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని, హన్మకొండలో కళాక్షేత్రాన్ని నిర్మించారని అన్నారు. కాళోజీ చూపిన మార్గాన నడుచుకోవడమే. ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లబ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

**- ఎన్నికల మేనిఫెస్టో హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 9 సెప్టెంబర్ /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన రూ.10వేల వేతన హామీని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన అనంతరం పనులు ముగించుకున్న అనంతరం ఏంఈఓలకు డిమాండ్ల వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి తొమ్మిదినెలకు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10వేల గౌరవ వేతనం అమలుచేయడం లేదన్నారు. పాఠశాలల్లో వంటా వార్పు పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందని, ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వప్న, అరుణ, రమణ, శ్రీలత, కవిత, దేవి, మాడిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),సెప్టెంబరు 9, అక్షరం న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ లో సోమవారం రోజు తెలంగాణ ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి, సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వచించారు.కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీధర్ తో పాటు లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ భాష,యాసను తన రచనల్లో వ్యక్తపరిచి, స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించాడని,మనిషి బతుకును ఆధారం చేసుకుని రాసిన కాళోజీ కవిత్వం రాజకీయ,సాంఘిక చైతన్యాన్ని నింపిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో వ్యాసరచన, ఉపన్యాస,కవితల పోటీలతో పాటు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతుల అందచేశారు.

## రాగల 3 రోజులు భారీ వర్షం

**- సూచన చేసిందని అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 9 (అక్షరంన్యూస్):** రాగల 3 రోజులు వాతావరణ శాఖ జిల్లాకు భారీ వర్ష సూచన చేసిందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లతో వర్షాల జాగ్రత్తలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో తహశీల్దార్లు, పోలీస్, పంచాయతీ, ఇర్రిగేషన్ అధికారులతో టచ్ లో ఉండి, పరిస్థితులను బట్టి సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. గతంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టులు, క్యాజ్ వే లపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తే పరిస్థితి వస్తే, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లను అడ్డుగా పెట్టి రాకపోకలు నిషేధించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రధాన కార్యస్థానంలో వుండేలా పర్యవేక్షణ చేయాలన్నారు.

## ఎండి కుర్షిద్ అహ్మద్‌కు ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు/ 9 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** ఇటీవల రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకుడిగా ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గారి చేతులమీదుగా అవార్డు అందుకున్నటువంటి మణుగూరు జూనియర్ కళాశాల సివిక్స్ లెక్చరర్ ఎండి కుర్షిద్ అహ్మద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్ వెంకటేశ్వర్లరావు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కార్యక్రమంలో అవార్డు గ్రహీత అయినటువంటి ఎండి కుర్షిద్ అహ్మద్ గారిని డి ఐ ఈ ఓ గారు అభినందించడం జరిగింది.